## ది: 15-10-2021 విజయ దశమి

ఉ॥ గం॥ 11-30 ని॥లకు శ్రీరామాయణ పారాయణ సమాప్తి సదర్భముగా

# శ్రీరామ మహాపట్టాభిషేకము

సా॥ గం॥ 4-00 లకు: శ్రీ భక్తరామదాస నిర్మితమైన దసరా మండపమున

## విజయోత్సవము ( శమీపూజ)

మరియు **శ్రీరామ లీలా మహోత్సవము**

### కైంకర్య వివరములు

| | | |
|---|---|---|
| శ్రీ లక్ష్మి అమ్మవారికి అభిషేకం (ఉ॥గం॥ 8.30 -ఉ॥గం॥ 9.30) | రూ. | 100/- |
| సామూహిక కుంకుమార్చన | రూ. | 500/- |
| శ్రీ రామాయణ పారాయణం (ప్రత్యేక ఉభయదారులకు) | రూ. | 1000/- |
| అమ్మవారికి విశేషఅలంకారము | రూ. | 1000/- |
| శాశ్వత ఉభయము | రూ. | 10,000/- |

శాశ్వత ఉభయదారుల గోత్రనామములతో ప్రతి సంవత్సరము ఈ ఉత్సవములలో లక్ష్మీ అమ్మవారికి అభిషేకము, అలంకార సేవ, సామూహిక కుంకుమార్చనలు జరిపించబడును.

శ్రీరామాయణ పారాయణ ఉభయదారులు ప్రతి నిత్యం చిత్రకూట మండపంలో జరిగే సంక్షేప రామాయణ హోమమునందు అన్వయించవచ్చును.



శ్రీ మహాలక్ష్మీ తాయారమ్మ వారు

© Bhaskar Graphics 7674074252

ఇతర వివరములకు
9866743100
సంప్రదించగలరు.

ఇట్లు
శ్రీరామసేవలో...
**బి. శివాజి**
కార్యనిర్వహణాధికారి

శ్రీరామాయనమ: శ్రీమతే రామానుజాయనమ:

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం - భద్రాచలం

వారి ఆధ్వర్యములో

## శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి

# శ్రీ రామాయణ పారాయణ మహోత్సవములు

శ్రీ ప్లవ నామ సంవత్సర భాద్రపద బహుళ అమావాస్య

ది: 06-10-2021 బుధవారం నుండి

శ్రీ ప్లవనామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ దశమి

ది: 15-10-2021 శుక్రవారం వరకు



వేదిక: చిత్రకూట మండపం

**చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్ !**
**ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతక నాశనమ్ !!**

**శ్రీరామాయణ పారాయణము** సకలారిష్టములను తొలగించి సకలా భీష్టములను ప్రసాదించు కల్పవృక్షము. ఈ పారాయణమును భద్రాచల క్షేత్రమున చైత్ర శుద్ధ పాడ్యమి నుండి శ్రీరామనవమి వరకు వసంత నవరాత్ర ప్రయుక్తముగానూ, ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు శరన్నవరాత్ర ప్రయుక్తంగానూ ఏడాదికి రెండు మార్లు నవాహ్నికంగా జరుపుట ఆచారము.

ఈ **శ్రీరామాయణ పారాయణ** మహోత్సవమును ఈ ఏడాది శరన్నవరాత్రోత్సవముల సందర్భముగా సుమారు 108 మందితో సామూహిక పారాయణముగా పది రోజుల పాటు జరుపవలెనని సంకల్పించుట జరిగినది. కుల-లింగ-వయో-వర్గ భేదం లేకుండా అందరూ కలిసి శ్రీ భద్రాద్రి రాముని సేవగా ఈ పారాయణలో స్వచ్ఛందంగా పాల్గొనవచ్చును. ఏ ప్రాంతం వారైనా, ఆసక్తి - భక్తి-శ్రద్ధలతో పారాయణలో పాల్గొన దలచిన వారికి పది రోజుల పాటు ఉచిత వసతి-భోజనం సౌకర్యములతో పాటుగా దర్శనము - ప్రసాదము అనుగ్రహ పత్రములను దేవస్థానం అందజేస్తుంది. పారాయణ చేసిన వారికి ఎటువంటి పారితోషికమూ ఇవ్వబడదు. కేవలం శ్రీరామ సేవగా మాత్రమే పారాయణ చేయాలి. ఆసక్తిగల భక్తులు వెబ్‌సైట్లో (www.bhadrachalamonline.com)ఉంచిన అభ్యర్థ పత్రము( దరఖాస్తు)ను డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసి దేవస్థానమునకు పంపవలెను. అలా పంపలేని వారు నేరుగా తమ అభ్యర్థ పత్రము (దరఖాస్తు)ను కార్యాలయములో అందచేయవచ్చు, లేదా Email (eo_bhadrachalam@yahoo.co.in) ద్వారా పంపవచ్చును. విజయదశమినాడు జరుగు మహా పట్టాభిషేకములో పాల్గొనవలెను.

అదేవిధంగా ఈ నవరాత్రులలో శ్రీ మహాలక్ష్మీ తాయార్లకు అష్టలక్ష్మీ అలంకారసేవలు, నిత్యాభిషేకములు, నిత్య కుంకుమార్చనలు, సంక్షేపరామాయణ హోమము, శ్రీ సీతారాములకు నిత్య తిరువీధి సేవలు, విజయదశమి నాడు మహా పట్టాభిషేకము, విజయోత్సవము, శమీపూజ, ఆయుధపూజ, శ్రీరామ లీలా మహోత్సవములతో పాటుగా జరిగే ఈ **శ్రీరామాయణ పారాయణ** మహోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భద్రాచల శ్రీ సీతారామచంద్ర మహా ప్రభువుల దివ్యానుగ్రహమునకు పాత్రులు కావలిసినదిగా కోరుచున్నాము.

## విశేష కార్యక్రమములు

### ది: 06-10-2021 నుండి ది: 15-10-2021

| | | |
|---|---|---|
| ఉ॥ 8-30 నుండి 9-30 గం.ల వరకు | - | శ్రీ లక్ష్మీ అమ్మవారి సన్నిధిలో అభిషేకం |
| ఉ॥ 7.00 నుండి 1-00 గం.ల వరకు | - | సామూహిక శ్రీ రామాయణ పారాయణము (చిత్రకూట మండపంలో) |
| మ॥ 3-30 నుండి 5-00 గం.ల వరకు | - | శ్రీ లక్ష్మీతాయారు సన్నిధిలో సామూహిక కుంకుమార్చన |
| సా॥ 5-30 నుండి 7-00 ని॥.ల వరకు | - | విశేష దర్బారు సేవ, నివేదన మహా మంత్ర పుష్పము ప్రసాద గోష్ఠి |
| సా॥ 7-00 నుండి 8-30 గం.ల వరకు | - | శ్రీ రామయాణ ప్రవచనము (చిత్రకూట మండపంలో) |
| రా॥ 7-30 నుండి 8-30 గం.ల వరకు | - | శ్రీ వారి తిరువీధిసేవ |

**ది: 07-10-2021 నుండి 15-10-2021 ప్రతి రోజు ఉదయం 11-00 గం॥ల నుండి**

**సంక్షేప రామాయణ హోమం (చిత్రకూట మండపంలో)**

## అష్టలక్ష్మీ అలంకారములు



ది: 06-10-2021
**ఆదిలక్ష్మి అలంకారము**
బాలకాండ పారాయణము



ది: 07-10-2021
**సంతానలక్ష్మి అలంకారము**
అయోధ్యకాండ పారాయణము



ది: 08-10-2021
**గజలక్ష్మి అలంకారము**
అయోధ్యకాండ పారాయణము



ది: 09-10-2021
**ధనలక్ష్మి అలంకారము**
అరణ్యకాండ పారాయణము



ది: 10-10-2021
**ధాన్యలక్ష్మి అలంకారము**
కిష్కింధకాండ పారాయణము



ది: 11-10-2021
**విజయలక్ష్మి అలంకారము**
సుందరకాండ పారాయణము



ది: 12-10-2021
**ఐశ్వర్యలక్ష్మి అలంకారము**
యుద్ధకాండ పారాయణము



ది: 13-10-2021
**వీరలక్ష్మి అలంకారము**
యుద్ధకాండ పారాయణము



ది: 14-10-2021
**మహాలక్ష్మి అలంకారము**
యుద్ధకాండ పారాయణము